అభివృద్ధి పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న
మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి

అల్వాల్: ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా త్వరలో కానాజీగూడ కల్వర్టు బ్రిడ్జిని అందుబాటులోకి తీసుకురావాలని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అధికారులకు సూచించారు. శనివారం వెంకటాపురం డివిజన్ కానాజీగూడ ప్రధాన రోడ్డుపై నిర్మించిన కల్వర్టు బ్రిడ్జి పనులను ఆయన కాంగ్రెస్ నేతలతో కలిసి పరిశీలించారు. డీసీసీ జనరల్ సెక్రటరీ కృష్ణగౌడ్, నేతలు రమేష్, శేఖర్, కిట్టు, శివ, నరేష్, మధుసూదన్‌గౌడ్, సుదీప్, శ్రీనివాస్‌గౌడ్, భవిత, శశికళ, గాయత్రి తదితరులున్నారు.

మంజూషకు డాక్టరేట్

'మహిళా ఆరోగ్యం– శిశు పోషణ'పై అధ్యయనం



ఉప్పల్: లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. ఎం. మంజూషకు చైతన్య డీమ్డ్ టుబీ యూనివర్సిటీ డాక్టరేట్ పట్టాను అందజేశారు. మహిళల రక్తహీనత, స్థితి, పిల్లల పోషకాహార లోపాలపై పరిశోధనకు డాక్టరేట్‌ను అందుకున్నారు. సమాజంలో ఆరోగ్య విధానాలను రూపొందించడానికి ఇది ఒక ముఖ్యమైన పరిశోధన అని యూనివర్సిటీ చాన్స్‌లర్ పురుషోత్తంరెడ్డి పేర్కొన్నారు.

అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన



ఉప్పల్: ఉప్పల్ మినీ శిల్పారామంలో నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. శనివారం కూచిపూడి నృత్య భారతి గురువు డా. పసుమర్తి శేషుబాబు ఆధ్వర్యంలో సంగీత, నృత్య ప్రదర్శనలతో కళాకారులు మెప్పించారు.

దొంగతనం కేసులో నిందితుల రిమాండ్

బంగారు ఉంగరం, రూ.5 వేలు స్వాధీనం



నిందితులు ముస్కాన్ పర్వీన్, ఓంకార్ థాక్రే

మల్లాపూర్: ఇంట్లో దొంగతనం చేసి తప్పించుకుని తిరుగుతున్న ఇద్దరు నిందితులను నాచారం పోలీసులు అరెస్ట్ చేసి వారి నుంచి బంగారం, నగదును స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. నాచారం ఇన్‌స్పెక్టర్ రుద్వీర్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. నాచారం కార్తీకేయనగర్‌కు చెందిన బిరుదు వెంకటసాయి భార్యకు వెన్నుముక ఆపరేషన్ మార్చిలో జరిగింది. భార్యకు సేవలు చేయడానికి ఎస్ఎస్ హోమ్‌కేర్‌ను సంప్రదించాడు. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన ముస్కాన్ పర్వీన్ (25) ఓంజీ. అలియాస్ ఓంకార్ థాక్రే (23) పనిమనిషిగా చేరారు. జూన్ 6న బీరువాలో ఉన్న పుస్తెలా తాడు, నల్లగొలుసు, చెవి రింగులు, గాజులు, దాదాపు 15 తులాల బంగారం. కొంత నగదు కనిపించలేదు. అప్పటి నుంచి పనిమనిషి కుడా రాకుండా ఫోన్ స్విచ్ఛాఫ్ చేసింది. దీంతో అతడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు నాచారం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభిచారు. శనివారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా.. దొంగతనం చేసినట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం నిందితులను రిమాండ్‌కు తరలించారు.

యువతి అదృశ్యం



రాధిక

కుషాయిగూడ: ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ యువతి అదృశ్యమైన ఘటన శనివారం కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం.. చర్లపల్లి, భరత్‌నగర్‌కు చెందిన బజంత్రీ రాధిక ప్రైవేటు ఉద్యోగం చేస్తోంది. కాగా 29న మెడికల్ షాపునకు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి తిరిగి రాలేదు. దీంతో ఆందోళన చెందిన కుటుంబసభ్యులు తెలిసిన చోట్ల వెతికినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. యువతి సోదరుడు అశోక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మురుగుతో అవస్థలు !

వర్షం కురిసిన ప్రతిసారి కాలనీలు జలమయమవుతున్నాయి. వరద ఉధృతి తగ్గగానే పేరుకుపోయిన మురుగుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్య వచ్చినప్పుడల్లా తాత్కాలిక మరమ్మతులు చేపట్టి, అధికారులు వదిలేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. వారం రోజులు కాగానే కాలనీలోని మ్యాన్‌హోల్స్ నుంచి మురుగు బయటికి రావడం పరిపాటిగా మారిందంటున్నారు. శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

– కుషాయిగూడ, గౌతంనగర్



మాస్కులు ధరించి నిరసన తెలుపుతున్న కాలనీవాసులు



మిర్జాల్‌గూడలో పేరుకుపోయిన బురద

ఫైపులైన్ల సామర్థ్యాన్ని పెంచాలి..

చర్లపల్లి డివిజన్, శుభోదయకాలనీ ఫేస్–2 వాసులు గత మూడేళ్లుగా మురుగు సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. తరచుగా మ్యాన్‌హోల్స్ పొంగి పొర్లడం మురుగుతో రోడ్లు, ఇళ్ల ముందు ప్రవహించడంతో ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. చాలా రోజుల క్రితం వేసిన డ్రైనేజీ వ్యవస్థ కావడంతో తరచుగా ఈ సమస్య తలెత్తుతుందంటున్నారు. పెరుగుతున్న జనాభాకనుగుణంగా డ్రైనేజీ వ్యవస్థ సామర్థ్యం పెంచితేనే సమస్యకు పరిష్కారం లభిస్తుందని చెబుతున్నారు.

ప్రజా ప్రతినిధులకు విన్నవించినా..

స్థానిక సమస్యలపై అధికారులు, స్థానిక కార్పొరేటర్‌కు పలుమార్లు విన్నవించినా.. ఫలితం లేదని స్థానికులు వాపోతున్నారు.

దుర్గంధభరితంగా కాలనీలు

భారీ వర్షం కారణంగా కాలనీ పరిసరాలు వరద ప్రవాహంతో ఇబ్బంది పడ్డారు. వరద తగ్గుముఖం పట్టగానే బురదతో నానా అవస్థలు పడుతున్నారు. కాలనీల్లో బురదతో దుర్గంధభరితం కావడంతో ఈగలు, దోమలు వ్యాపిస్తున్నాయి. ఈ క్రమంలో ఆరోగ్య సమస్యలు తలెత్తి, అనారోగ్యం బారిన పడుతున్నామంటున్నారు. దీనిపై అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వేడుకుంటున్నారు.

◆ గౌతంనగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో రోడ్లు బురదమయంగా మారాయి. బురదమయమైన రోడ్ల కారణంగా దుర్వాసన వెదజల్లడంతో పలు కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మిర్జాల్‌గూడ, చిన్మయ్‌మార్గ్ రోడ్డు, వెంకటాద్రినగర్, రాజానగర్, రాజాశ్రీనివాసనగర్ తదితర కాలనీల్లో వరదనీటితో పాటు రోడ్లుపై బురద పేరుకుపోయి ఉండడంటంతో రోజూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

40 ఏళ్ల నుంచి ఇదే సమస్య..

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని గ్రామపంచాయితీ సమయంలో మిర్జాల్‌గూడ ఒక గ్రామం. కాగా ఇక్కడ రాజానగర్, మిర్జాల్‌గూడ, చిన్మాయ్‌మార్గ్ రోడ్డుతో పాటు వెంకటాద్రినగర్, రాజాశ్రీనివాసనగర్ కాలనీలు ఉన్నాయి. సుమారు 10 వేల జనాభాతో పాటు 6 వేల ఓటర్లు నివాసం ఉంటున్నారు. గత 40 ఏళ్ల నుంచి వర్షాకాలంలో వరదనీటి సమస్యతో పాటు ఇళ్లలోకి వరద చేరి రోజుల తరబడి ఉంటోంది. ఇన్నేళ్లుగా ఈ ముంపు సమస్య పరిష్కారం కాకపోవడం గమనార్హం.

డ్రైనేజీ సామర్థ్యం పెంచాలి



పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా డ్రైనేజీ సామర్థ్యాన్ని పెంచాల్సి ఉంది. ఆ దిశగా కార్యాచరణ చేయకుండా సమస్య వచ్చినప్పుడల్లా తీస్తున్న పూడికతీతతో శాశ్వత పరిష్కారం లభించదు. డ్రైనేజీ సామర్థ్యం పెంచి శాశ్వత పరిష్కారం చూపే దిశగా సరైన కార్యాచరణ రూపొందించాలి.

– వాసు, స్థానికుడు

అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి



శుభోదయకాలనీలో మురుగు సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. తరచుగా తలత్తే మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను కోరాం. మూడేళ్లుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నా.. పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి.

– యాదగిరిగౌడ్, శుభోదయ కాలనీ

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మల్లాపూర్: 33/11 కేవీ మల్లాపూర్ నోమా సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ అన్నపూర్ణ కాలనీ ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జనప్రియ టవర్స్, సాయి టవర్స్, మోడీ టవర్స్, అన్నపూర్ణ కాలనీ, లింగమయ్యనగర్ కాలనీలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ తెలిపారు.

నాచారంలో...

33/11 కేవీ నాచారం సబ్‌స్టేషన్ పరిధిలో ఆదివారం పలు ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు నాచారం విద్యుత్ ఏఈ నాగరాజు ఓ ప్రకటనలో తెలిపారు. మల్టీస్టీల్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటి గంట వరకు నాచారం ఐడీఏ రోడ్ నెంబర్ 07, 08 విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు. 11 కేవీ చందమామా ఫీడర్,దుర్గానగర్ ఫీడర్, 11కేవీ టైమ్స్ ఆఫ్ ఇండియా ఫీడర్, గురురాఘవేంద్ర ఫీడర్, 11 కేవీ నాగార్జున ఫెర్టిలైజర్స్ ఫీడర్, 11 కేవీ ఇనోజెట్ ఫీడర్ల పరిధిలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. 11 కేవీ జీవీకే ఫీడర్ పరిధిలో ఉదయం 10.30 నుంచి 11.30 వరకు వీవీ ఇండస్ట్రీస్, సీఎఫ్ లైన్ క్లాసిక్ టైల్స్, రోడ్డు నెంబర్ 14 వరకు, 11 కేవీ హరియాణా స్టీల్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఐడీఏ నాచారం రోడ్డు నెంబర్ 12,15 లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఫిర్యాధు

కాప్రా: బీజేపీ పార్టీలో ఉంటూ.. పార్టీనీ మోసం చేసేలా పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ఏఎస్‌రావునగర్ డివిజన్ ప్రెసిడెంట్ తుమ్మల సంధ్యారెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం పార్టీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు, ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఏఎస్‌రావునగర్ డివిజన్‌లోని పలువురు నేతలు పార్టీ క్రమశిక్షణ చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.



రాంచందర్‌రావుకు ఫిర్యాదు చేస్తున్న సంధ్యారెడ్డి



మల్లాపూర్ చౌరస్తాలో ...

దిష్టిబొమ్మ దహనం

మల్లాపూర్: ప్రధాని నరేంద్రమోదీ మాతృమూర్తిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను శనివారం నాచారంలో బీజేపీ నేతలు దహనం చేశారు. బీజేపీ నాచారం డివిజన్ అధ్యక్షుడు నవీన్‌కుమార్, రాష్ట్ర గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి రవినాయక్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మోహన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, అనితారెడ్డి, మల్కా ప్రకాష్, రవికాంత్, రాజిరెడ్డి, దయాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్: ప్రధాని మోదీ మాతృమూర్తిపై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మల్లాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు శైలేష్‌రెడ్డి ఆధ్వర్యంలో మల్లాపూర్ చౌరస్తాలో రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాహుల్‌గాంధీ వెంటనే ప్రధానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

బోడుప్పల్: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించేందుకు కృషి చేయాలని విద్యాజ్యోతి ఉన్నత పాఠశాల డైరెక్టర్ శ్రవణ్ కుమార్‌రెడ్డి అన్నారు. చెంగిచర్ల విద్యాజ్యోతి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్పోర్ట్స్ డే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలకు ప్రత్యేక నిధులు కేటాయించి ప్రోత్సహిస్తున్నాయన్నారు. ఆసక్తి ఉన్న క్రీడల పట్ల ప్రత్యేక తర్ఫీదు పొంది రాణించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నీలిమా, వైస్ ప్రిన్సిపాల్ ఉషాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

రామంతాపూర్ : కృష్ణాష్టమి వేడుకల్లో జరిగిన విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన సురేష్ యాదవ్ కుటుంబానికి శనివారం రామంతాపూర్ చికెన్‌షాప్ అసోసియేషన్ రూ. 20,000 ఆర్థికసాయం అందజేశారు. అసోసియేషన్ ప్రతినిధులు వరుణ్‌యాదవ్, అనంత్‌రెడ్డి, జాకీర్, చందూ, ఖురేషి తదితరులున్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

బోడుప్పల్: అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు బోడుప్పల్ కమిషనర్ శైలజ అన్నారు. రెండో దశలో ఇందిరమ్మ ఇళ్లు 27,28 డివిజన్లలో మంజూరైన లబ్ధిదారులకు శనివారం ఆమె పత్రాలను అందజేశారు. కమిషనర్ మాట్లాడుతూ.. లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనలను అనుసరించి నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. పేద ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మాజీ మేయర్ అజయ్‌యాదవ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి, మాజీ కార్పొరేటర్లు నర్సింహ్మా, చందర్‌గౌడ్, సుమన్‌నాయక్, శ్రీధర్‌గౌడ్, జయరాములు, హౌసింగ్ ఏఈ అల్లాజీ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు పత్రాలను అందజేస్తున్న కమిషనర్

సురవరం సంస్మరణసభకు తరలిన విద్యార్థులు



కాప్రా: రవీంద్రభారతి ఆడిటోరియంలో జరిగిన సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణసభకు అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్), అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఉప్పల్ నియోజకవర్గ సమితి నేతలు తరలివెళ్లారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు దామోదర్‌రెడ్డి, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, జిల్లా కార్యదర్శి సత్యప్రసాద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శిల్పారెడ్డి



శ్రీసాయినగర్ కాలనీలో మాజీ కార్పొరేటర్ హరిశంకర్‌రెడ్డి



ఆదిత్యనగర్‌లో ఎకో ఫ్రెండ్లీ గణనాథుని వద్ద చిన్నారులు

గణేష్ మహారాజ్‌కీ జై !

4వరోజు గణనాథుడి మండపాల్లో ప్రత్యేక పూజలు



కుమ్మరిబస్తీ శివపుత్ర ఫ్రెండ్స్ అసోసియేషన్ వద్ద ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి



మారుతీనగర్ అసోసియేషన్ వద్ద కార్పొరేటర్ శ్రవణ్

కాప్రా: కాప్రా ప్రెస్ క్లబ్ వినాయక మండపంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీషాసోమశేఖర్‌రెడ్డిలు ప్రత్యేక పూజలు చేశారు. మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, కొత్త రామారావు, కాసం మహిపాల్ రెడ్డి, కూమరస్వామి ప్రెస్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

గౌతంనగర్: డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో 4వ రోజు ఏకదంతుడికి మండప నిర్వాహకులు ప్రత్యేక పూజలతో పాటు అన్నప్రసాద వితరణ చేపట్టారు.

అల్వాల్: మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలో వినాయక చవితి పూజలు ఘనంగా నిర్వహించారు. పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు చేశారు.

మల్లాపూర్: న్యూ భవానీనగర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి బీజేపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కాలనీవాసులు ముత్యంరెడ్డి, ధర్మారెడ్డి, ఇస్మాయిల్, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ శ్రీసాయినగర్ కాలనీ కమ్యూనిటీహాల్‌లో శనివారం జరిగిన గణపతి నవరాత్రి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్ హరిశంకర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కాలనీవాసులు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులున్నారు.

కుషాయిగూడ: గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 4వ వినాయక మండపాల వద్ద గణనాథులు పూజలందుకుంటున్నారు. ఉదయం, సాయంత్రం సమయాల్లో ప్రత్యేక పూజలతో మండపాలు కళకళలాడుతున్నాయి.



కాప్రా ప్రెస్‌క్లబ్‌లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శిరీషాసోమశేఖర్‌రెడ్డి



భగత్‌సింగ్ యూత్ అసోసియేషన్‌లో.



మల్లికార్జుననగర్‌లో..



అల్వాల్‌లో కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డి



మిర్జాల్‌గూడ రాజాశ్రీనివాసనగర్‌లో...



బీఎన్‌రెడ్డినగర్ శ్రీరామసేన యూత్ ఆధ్వర్యంలో..



బోడుప్పల్ వాసవీనగర్‌లో..

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912220376
9912225470
9912220571